
epaper.telanganachowrasta.com
www.telanganachowrasta.com

# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:346

24 క్యారెట్లు 142,500.00 | కిలో వెండి 2,40,000.00 | chourastha Digitals | 19.07.2026 ఆదివారం, హైదరాబాద్



## స్కైరూట్ విక్రమ్-1
# విజయవంతం

- శ్రీహరికోట నుంచి రోదసిలోకి దూసుకెళ్లిన రాకెట్
- దేశీయ పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ఇదే
- భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర
- ప్రయోగం నవతరానికి స్ఫూర్తి
- ప్రధాని నరేంద్ర మోదీ
- సంస్థ వ్యవస్థాపకులు, బృందానికి ఫోన్ చేసి ప్రధాని అభినందనలు

2లో



## కాంగ్రెస్ పార్టీకి ఇక
# డెత్ డిక్లరేషనే

**70 వేల ఉద్యోగాల భర్తీ రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా**

- ఉద్యోగాలపై కాంగ్రెస్ నాయకులు కాకి లెక్కలు
- నిరుద్యోగులను తప్పుదోవ పట్టించే యత్నం
- ఇస్తామన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయి
- జాబ్ క్యాలెండర్‌తో పాటు 4,000 నిరుద్యోగ భృతి ఏది
- యువతకు ఉద్యోగాలు రావడం లేదు కానీ,
- రేవంత్ రెడ్డి బినామీల బీరువాలు నిండుతున్నాయి
- ప్రజాస్వామ్యయుతంగానే కాంగ్రెస్ మోసాలను ఎండగాడుదాం
- యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
యూత్ డిక్లరేషన్ ఇచ్చిన వేదికపైనే.. తెలంగాణ యువత కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్' రాస్తుందన్నారు. సరిగ్గా మూడేళ్ల క్రితం ఏ సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ 'యూత్ డిక్లరేషన్' బురిడీ పత్రాన్ని ఆవిష్కరించిందని, అదే వేదికపై ఇప్పుడు తెలంగాణ నిరుద్యోగ యువత కాంగ్రెస్ మోసాలను గ్రహించిందని కేటీఆర్ స్పష్టం చేశారు. మాట తప్పి, నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే గడ్డపై నుంచి యువత 'డెత్ డిక్లరేషన్' (రాజకీయ మరణ శాసనం) రాయడానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. మాయమాటలతో యువతను మోసం చేస్తామంటే కుదరదు అని, నిరుద్యోగుల ఉడుకు

।మిగతా 2 లో।

> కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు సీఎం రేవంత్ రుజువు చేస్తే.. తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశా రు. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను తమ ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్ చోరీ చేస్తున్నారని, ఉద్యోగాలపై కాంగ్రెస్ నాయకులు కాకి లెక్కలు చెప్తూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ యువతను యూత్ డిక్లరేషన్ పేరు తో దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇక డెత్ డిక్లరేషనే మిగిలిందన్నారు.



## మేం 70 వేల ఉద్యోగాలిచ్చాం

- 2034 వరకు కాంగ్రెస్ దే అధికారం
- ఆత్మ బంధువు అందెశ్రీ
- అందెశ్రీ, గద్దర్‌ను కేసీఆర్ అవమానించాడు..
- దొరల గడీల ముందు నిలబడని కవి అందెశ్రీ
- గజ్వేల్‌లో కేసీఆర్‌ను సమాధి చేసేది యువకులే
- బీఆర్ఎస్‌ను అధికారంలోకి రానివ్వం
- సీఎం రేవంత్‌రెడ్డి
- ఉద్యమానికి ఊపిరి పోసిన అందెశ్రీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి శంకుస్థాపన

2లో

# వాంగ్‌చుక్ అరెస్టు

- సామాజిక కార్యకర్తను ఎత్తుకెళ్లిన పోలీసులు
- అడ్డొచ్చిన సీజేపీ కార్యకర్తలనూ నెట్టివేసిన వైనం
- దేశ రాజధానిలో పోలీసుల క్రూరత్వం
- జంతర్ మంతర్ వద్దకు తరలి వచ్చిన వేలాది మంది
- అభిజీత్ దీప్కే నిరవధిక నిరాహార దీక్ష
- ఆయనపై సంఘ్ పరివార్ మద్దతుదారుడు సిరాతో దాడి



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
నీట్ ప్రశ్నా పత్రం లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. శనివారం తెల్లవారుజామునే వందలాది మంది పోలీసులు మఫ్టీలో జంతర్‌మంతర్ వద్దకు చేరుకుని దీక్షా శిబిరంపై దాడికి పాల్పడ్డారు. సీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నా వారిని పక్కకు నెట్టి సోనమ్ వాంగ్‌చుక్‌ను బలవంతంగా తెల్లటి వస్త్రం కప్పి ఎత్తుకెళ్లారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రాథమిక అవసరాల కోసం గదిలోకి వెళ్లిన సమయంలో పోలీసులు ఈ చర్యకు పాల్పడ్డారు. అభిజీత్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాంగ్‌చుక్‌ను ఎత్తుకెళ్లిన పోలీసులను అభిజీత్ ఆర్ఎస్ఎస్ గూండాలతో పోల్చారు. వాంగ్‌చుక్‌ను పోలీసులు కిడ్నాప్ చేశారని, తనను

।మిగతా 2 లో।



## అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

- లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ
- సోనమ్ వాంగ్‌చుక్‌ను బలవంతంగా నుంచి తరలించడం తప్పు
- పేపర్ లీకులు, విద్యాఖర్చులు, విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలు
- ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలి
- యథావిధిగా పార్లమెంట్ మార్చ్- సీజేపీ కీలక ప్రకటన

2లో



## బాణసంచా పరిశ్రమలో
# పేలుడు

- 9 మంది మృతి
- పలువురికి తీవ్రగాయాలు
- గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.2 లక్షల పరిహారం
- గాయపడినవారికి రూ.50 వేలు పరిహారం
- ఘటనపై ప్రధానమంత్రి, గుజరాత్ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

2లో

# మేం 70 వేల ఉద్యోగాలిచ్చాం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తన ఆత్మ బంధువు ప్రజాకవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌ను సమాధి చేసేది యువకులే అని, అందెశ్రీని, గద్దర్‌ను అవమానించినప్పుడే శాశ్వతంగా ఫామ్‌హౌస్‌లోనే బంధీ చేసేందుకు ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వా త తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల ఉద్యోగాలిచ్చామని స్పష్టం చేశారు. 2034 వరకు రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో ప్రజాకవి అందెశ్రీ స్మృతి వనానికి సీఎం శంకుస్థాపన చేశా రు. ఎకరం 22 గుంటల స్థలంలో రూ. 3.95 కోట్ల తన వ్యయంతో స్మృతి వనాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 1994 నుంచి 2004 వరకు టీడీపీ, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్నాయని.. బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం కల్లా అని, గతంగానే మిగిలిపోతుంది అని, ఆ పార్టీకి భవిష్యత్తు లేదని విమర్శించారు. అందెశ్రీ, గద్దర్‌ను అవమానించినప్పుడే కేసీఆర్‌ను శాశ్వతంగా ఫామ్‌హౌస్‌కు పరిమితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. పదేళ్లలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, నిరంకుశంగా పాలించారని కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పాస్‌పోర్టు బ్రోకర్‌ను తెలంగాణ ప్రజలు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి చేశారని, అమెరికాలో బాత్రూంలో కడిగిన వ్యక్తిని, రబ్బరు చెప్పులు వేసుకున్న వ్యక్తిని మంత్రులు చేశారని, గ్లాసులో సోడా పోసిన పోసిన వ్యక్తిని రాజ్యసభ సభ్యుడిగా చేశారని ఎద్దేవా చేశారు. నిజామాబాదులో ప్రజలు ఓడించిన కవితకు, కరీంనగర్‌లో ఓడించిన వినోద్‌రావుకు వెంటనే పదవులు ఇచ్చారని, తెలంగాణ యువతకు మాత్రం పదవులు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని, వారి మాటలు నమ్మవద్దని యువకులను కోరారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి రానిచ్చేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తులసివనంలో గంజాయి మొక్కలను పెరగనిచ్చేది లేదని, తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పరులకు చోటు లేదని ఉన్నారు. నువ్వెంత? నీ జాతి ఎంత? ప్రజాపాలనపై శాపనార్థాలు పెడతావా అని మండిపడ్డారు.కేసీఆర్‌కు ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాలు, కేటీఆర్‌కు జన్వాడలో 100 ఎకరాలు, హరీశ్‌రావుకు మొయినాబాద్‌లో 50 ఎకరాలు, శంకరపల్లిలో కవితకు 25 ఎకరాలు ఫామ్ హౌస్‌లు ఉన్నాయని ఇవి ఎప్పటి నుంచి వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ గతాన్ని భావితరాలకు పాఠంగా తెలియజేస్తామని సీఎం స్పష్టం చేశారు

దొరల గడీల ముందు ఏనాడు నిలబడని కవి అందెశ్రీ అని రేవంత్‌రెడ్డి అన్నారు. అందెశ్రీ నాకు ఆత్మబంధువు, పెద్దన్న, నాకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అందెశ్రీ పాటలను పదాలను నిర్మూలించాలని చూసిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయన రాసిన జయహే జయహే గేయాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి కవులను కళాకారులను గౌరవించుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, కంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కొవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మీకాంతరావు, బీర్ల ఐలయ్య, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, కలెక్టర్ మన చౌదరి పాల్గొన్నారు.

**ఉద్యమానికి ఊపిరి పోసిన అందెశ్రీ: భట్టి**

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా హృదయాలను తన కలంతో, గళంతో కదిలించిన అక్షర యోధుడు అందెశ్రీ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ముక్కోటి తెలంగాణ ప్రజల గొంతుకను ఒక్కటి చేసి, ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జయ జయహే తెలంగాణ గీతం ద్వారా రాష్ట్రాన్ని భావోద్వేగాల మేలుకొలుపుగా మార్చిన మహోన్నత కవి ఆయన అని కొనియాడారు.అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సాహిత్యం, తెలంగాణ గడ్డపై ఆయన పాదముద్రలు ఎప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత కవితా సంకలనం 'నిప్పుల వాగు' పుస్తకాలను సుమారు 20,000 ప్రతులను ప్రభుత్వ పరంగా ముద్రించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ కీర్తిని చాటిన ఆయనకు దేశ అత్యున్నత పురస్కారాలలో ఒకటైన 'పద్మశ్రీ' అవార్డు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అధికారికంగా సిఫార్సు చేశామని వెల్లడించారు. ఇక్కడ నిర్మించబోయే స్మృతివనం కేవలం ఒక కట్టడం కాదు, ఇది రాబోయే తరాలకు తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని, అందెశ్రీ సాహిత్య వైభవాన్ని చాటిచెప్పే ఒక చారిత్రాత్మక కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు

# అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**



లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యా సంస్కరణల ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నిరసన స్థలం నుంచి ఢిల్లీ పోలీసులు సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి తరలించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు ఎక్స్‌లో (ట్విట్టర్) స్పందించిన రాహుల్ గాంధీ 'అసత్యం, హింసే మోదీ ప్రభుత్వ మూల సిద్ధాంతాలు. అహింసా మార్గంలో నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడం తప్పు.' అని పోస్ట్ చేశారు. దేశ భవిష్యత్తుకు పేపర్ లీకులు, పెరుగుతున్న విద్యా ఖర్చులు, విద్యార్థుల ఆత్మహత్యలు అత్యంత కీలకమైన సమస్యలని రాహుల్ పేర్కొన్నారు. ప్రభుత్వం పోలీస్ బలగాల్ని ఎంతలా ఉపయోగించినప్పటికీ ఈ అంశాలపై స్వరం వినిపిస్తున్న విద్యార్థులను, వారికి మద్దతుగా నిలిచే తమ లాంటి వారిని అడ్డుకోలేరని అన్నారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను శనివారం ఉదయం ఢిల్లీ పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుండటంతో వైద్యుల సలహా మేరకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసుల చర్యపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యను ఎండగడుతూ కాంగ్రెస్ నేత సోషల్ మీడియా వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాల్సింది పోయి, సోనమ్ వాంగ్‌చుక్‌ను నిరసన స్థలం నుంచి తొలగించారని మండిపడ్డారు. ప్రజల ఒత్తిడి పెరుగుతుండటంతో శాంతియుత నిరసనను ఫాసిస్ట్ ధోరణిలో అణిచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని ఆరోపించారు. జులై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానుండగా అంతకంటే ముందుగానే ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్ చేసింది.

**వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించిందని చెప్పిన డాక్టర్లు**

శనివారం ఉదయం 7.40 గంటలకు సోనమ్ వాంగ్‌చుక్‌ను సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలోని VMMC విభాగానికి తరలించారు ఢిల్లీ పోలీసులు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం 20 రోజుల పాటు నిరాహార దీక్ష చేసినందుకు ఆయన శరీరంలో డీహైడ్రేషన్ (నీటి శాతం తగ్గడం) సహా పొటాషియం స్థాయిలు పడిపోవడం, కీటోన్ స్థాయిలు భారీగా పెరగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ఇతర శారీరక సమస్యలు కూడా వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఐవీ ఫ్లూయిడ్స్ (సెలైన్ ఎక్కించడం) ద్వారా చికిత్స అందించాలని వైద్యులు సూచించినప్పటికీ, వాంగ్‌చుక్ మెడిసిన్, ఇతర ద్రవ పదార్థాలు గానీ తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. మరోవైపు తన అనుమతి తీసుకోకుండా తన భర్తకు ఎలాంటి ట్రీట్మెంట్ చేయొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి స్పష్టం చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. దీంతో ఆయన ప్రాణాల్ని కాపాడేందుకు చికిత్సకు సహకరించాల్సిందిగా వైద్యులు వాంగ్‌చుక్ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

**యథావిధిగా పార్లమెంట్ మార్చ్- సీజేపీ కీలక ప్రకటన**

ఈ నిరసనల్ని ముందుండి నడిపిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (CJP), విద్యార్థి సంఘాలైన AISA, SFI నేతలు పోలీసుల చర్యలపై మండిపడ్డారు. వాంగ్‌చుక్‌ను ఆస్పత్రికి తరలించినప్పటికీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్ని ఆపబోమని, పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. తానే స్వయంగా నిరాహార దీక్షను కొనసాగిస్తానని ప్రకటించారు. సోనమ్ వాంగ్‌చుక్ జులై 20న నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే మార్చ్ నిర్వహణకు సీజేపీ ఇంకా ఢిల్లీ పోలీసుల నుంచి అధికారికంగా అనుమతులు తీసుకోలేదని సమాచారం. ఇక ఈ ఆందోళనలకు ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ వంటి ప్రధాన విపక్షాలన్నీ మద్దతు ప్రకటించడంతో రానున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# స్కైరూట్ విక్రమ్-1 విజయవంతం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



భారతదేశ అంతరిక్ష రంగ ప్రస్థానం లో సరికొత్త అధ్యాయం మొదలైంది. హైదరాబాద్‌కు చెందిన 'స్కైరూట్' ఎరోస్పేస్ అనే ప్రైవేటు సంస్థ రూపొందించిన 'విక్రమ్ ౧' ఆర్బిటాల్ రాకెట్ శనివారం ఏపీలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుం చి రాకెట్ రోదసిలోకి దూసుకెళ్లింది. దీంతో సంస్థ చేపట్టిన 'మిషన్ ఆగమన్' విజయవంతంగా పూర్తయినట్లయింది. ప్రయోగానికి ముందు అంతరాయాలు తలెత్తినా కాస్త ఆలస్యంగా ప్రయోగం మొదలై నాలుగు దశలను విజయవంతంగా దాటి నిర్ణీత కక్ష్యలోకి చేరింది. ఈ విజయంతో ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ లాంచ్ సామర్థ్యం కలిగిన 'ఎలైట్' దేశాల సరసన భారత్ చేరింది. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇలాంటి ప్రయోగం చేసి సక్సెస్ అయిన ప్రపంచంలోనే మూడో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ఏడంతస్థుల ఎత్తు ఉన్న ఈ విక్రమ్ రాకెట్ పూర్తిగా కార్బన్ కాంపోజిట్‌తో నిర్మితమైంది. దీని బరువు సుమారు 350 కిలోలు. శాస్త్రవేత్తలు రాకెట్‌ను అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ సాంకేతికతతో రూపొందించారు. రాకెట్‌లో గ్రాహ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్ సంస్థలకు చెందిన సాంకేతిక పేలోడ్లు సైతం ఉన్నాయి. వీటితో పాటు ప్రధాని మోదీ స్వహస్తాలతో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీటితో పాటు స్కైరూట్ ఉద్యోగులు, సిబ్బంది, ఇన్వెస్టర్లు, శాస్త్రవేత్తల దస్తూరితో రాసిన మరికొన్ని కార్డులను కూడా రాకెట్ మోసుకెళ్లింది. అలాగే, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాముల సందేశాలు, వజ్రాలతో చేసిన తామర పువ్వు, బంగారు రాకెట్ నమూనా, సర్ సీవీ రామన్, ఏపీజే అబ్దుల్ కలాం, విక్రమ్ సారాభాయ్ చిత్రాలూ ఉన్నాయి. దేశీయ పరిజ్ఞానంతో మొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ఇదే

**2018లో సంస్థ ప్రారంభం**

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్‌కుమార్ చందన, నాగభరత్ డాకా 2018లో ఈ ఏరోస్పేస్ సంస్థను స్థాపించారు. చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో అంతరిక్ష సేవలను అందించాలనే లక్ష్యంతోనే సంస్థ ప్రారంభమైంది. గతంలో 2022లో ఈ సంస్థ ప్రయోగించిన 'విక్రమ్‌ఎస్', తాజాగా విక్రమ్ 1 విజయంతో వాణిజ్య అంతరిక్ష మార్కెట్‌లో దేశీయ ప్రైవేట్ పరిశ్రమల సత్తాను సంస్థ ప్రపంచానికి చాటిచెప్పింది. 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన ఈ ప్రయోగం లక్షలాది మంది కలలకు ప్రతిరూపమని సంస్థ అభివర్ణించింది. రాకెట్‌కు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఏవియానిక్స్ సిస్టమ్స్‌ను సైతం హైదరాబాద్ ల్యాబ్‌లో తయారు కావడం విశేషం. అలాగే, రాకెట్ అసెంబ్లింగ్‌తోపాటు కీలక పరీక్షలన్నీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోనే జరగడం గమనార్హం.

**ఫోన్‌లో ప్రధాని మోదీ అభినందలు**

చారిత్రాత్మక విజయం సాధించిన స్కైరూట్ సీఈవో పవన్‌కుమార్ చందన, సహ వ్యవస్థాపకుడు నాగభరత్ డాకాతోపాటు శాస్త్రవేత్తల బృందానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాల్ చేసి అభినందించారు. బృందంలో 25 నుంచి 30 సంవత్సరాల లోపు యువతీయువకులే ఉండటం సంతోషాన్నిచ్చిందన్నా రు.ఈ విజయం నవతరం ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రయోగ సమయంలో తాను కూడా బృందంతో కలిసి అక్కడే ఉండాలని భావించానని, కానీ, 'షార్'కు వెళ్లడం కుదరలేదని తెలిపారు. అంతరిక్ష రంగ ప్రయోగాల్లో ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యం ఈ ప్రయోగంతో నెరవేరిందని వెల్లడించారు.



# కాంగ్రెస్ పార్టీకి ఇక డెత్ డిక్లరేషనే

**తరువాయి భాగం**

నెత్తురు, ఉరకలెత్తే ఆశయాల ముందు దగాకోరు రేవంత్ ప్రభుత్వం మోకరిల్లక తప్పదన్నారు. తెలంగాణ యువతను జిత్తులమారి ముసలి నక్కలా కాంగ్రెస్ పార్టీ తెలివిగా చిత్తు చేసిందన్నారు.శనివారం సరూర్ నగర్ స్టేడి యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడారు. 60 ఏళ్లు తెలంగాణ నెత్తురు రుచి మరిగిన కాంగ్రెస్..కొత్త డూప్లికేట్ రూపాల్లో వచ్చి నకిలీ ప్రేమను కురిపించి యువతను బలిపీఠం ఎక్కించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ పెద్ద మోసం అన్న కేటీఆర్, ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఓ బురిడీ పత్రాన్ని విడుదల చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రియాంకలు చేసిన మోసానికి యువత గుణపాఠం చెపుతుందన్నారు.

**అంతా 'లూటిఫికేషన్'..**

రాహుల్ గాంధీ ప్రచారం చేసుకునే 'మొహబ్బత్ కీ దుకాణ్' (ప్రేమ దుకాణం) తెలంగాణ యువత పాలిట 'గద్దారీ కా మకాన్' (ద్రోహుల ఇల్లు) గా మారిందని విమర్శించారు. రాహుల్‌కు తెలుగు రాదు కాబట్టి, తెలంగాణ యువత పడుతున్న వేదనను ఆయనకు అర్థమయ్యే భాషలోనే చెబుతానంటూ హిందీలో మాట్లాడారు. మూడేళ్ల క్రితం అశోక్ నగర్ చౌరస్తాలో ఛాయ్ తాగుతూ నిరుద్యోగులతో దిగిన ఫోటోలు, ఇచ్చిన జూటా హామీలు గుర్తున్నాయా? అని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దేశమంతా రాజ్యాంగం పట్టుకుని ప్రజాస్వామ్యం గురించి మాయమాటలు చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణలోని నిరుద్యోగుల వీపుల పైన పోలీస్ లాఠీలు మోగుతుంటే, అక్రమ కేసులతో ఆడబిడ్డలను కూడా చూడకుండా అణిచివేస్తుంటే రాహుల్ గాంధీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న అప్రజాస్వామిక అరాచక అణిచివేత చూడకుండా కళ్ళు మూసుకొని ఢిల్లీలో గుడ్డి గుర్రాల పండ్లు తోముతున్నారా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ కాలాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని, తమకు ఇచ్చిన హామీల అమలును ఉద్యోగాల భర్తీ గురించి ప్రభుత్వాన్ని నిలదీస్తే ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులతో వేధింపులతో అవహేళనతో అణిచివేతకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన 'యూత్ డిక్లరేషన్' హామీల పరిస్థితి ఏమైందని, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఇస్తామన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయి, జాబ్ క్యాలెండర్‌తో పాటు 4,000 నిరుద్యోగ భృతి ఏదని ప్రశ్నించారు. లక్షలాది మంది అభ్యర్థులు కొలువుల కోసం రోడ్లపైకి వస్తుంటే, ఈ ప్రభుత్వం ఉద్యోగాల 'నోటిఫికేషన్' ఇవ్వడం పక్కనబెట్టి, కేవలం 'లూటీఫికేషన్' (దోపిడీ)లో మునిగిపోయిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 'ఓటు కొట్టు.. జాబ్ పట్టు' అని పత్రికల మొద టి పేజీల్లో ఫుల్ పేజ్ ప్రకటనలు ఇచ్చిన కాం గ్రెస్, నేడు ఏడాది దాటినా జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రావడం లేదు కానీ, రేవంత్ రెడ్డి బినామీల బీరువాలు నిండుతున్నాయని ఆరోపించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నింపే పనిలో బీజీగా ఉన్న రేవంత్ రెడ్డి, ఇంక జాబులు ఎక్కడి నుంచి ఇస్తారని ఎద్దేవా చేశారు. అశోక్ నగర్, దిల్‌షుక్ నగర్ వేదికగా కొలువులు అడుగుతున్న నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి సర్కార్ లాఠీఛార్జీలు, అర్ధరాత్రి అరెస్టులతో దమనకాండ సాగిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగాలు అడిగితే 'ఎండ్రిన్ తాగి చావండి, బావిలో దూకండి' అన్న రేవంత్ అహంకారానికి రాబోయే రోజుల్లో యువత ఘోరీ కట్టడం ఖాయమన్నారు.

**ఇకపై మరొక లెక్క...**

కాంగ్రెస్ చేస్తున్న మోసాలను చూస్తూ కూడా తెలంగాణ మేధావులు మౌనంగా ఉండడం ఆవేదన కలిగిస్తోందన్నారు. 'జీనా హై తో మర్నా సీఖో.. కదమ్ కదమ్ పర్ లడ్నా సీఖో' అంటూ కొట్లాడిన యువతరం ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తే పాలకుల కుర్చీలు కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. విద్యార్థులను కేసుల్లో ఇరికించి వారి భవిష్యత్‌ను దెబ్బతీసే పనులను బీఆర్ఎస్ ప్రోత్సహించదని, ప్రజాస్వామ్యయుతంగానే కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడతామని తెలిపారు. 'యువతకు ఏ కష్టం వచ్చినా ఒక అన్నగా, సోదరుడిగా నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. 2028లో ఖచ్చితంగా మళ్ళీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారు. రాబోయే ప్రభుత్వంలో యువత ఆకాంక్షలకు న్యాయం చేసే బాధ్యత నాది' అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం యువతను దారుణంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని కూడా నిరుద్యోగుల తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఎలాంటి దుర్మార్గులకి, మోసకారి నాయకులకి పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్నారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పంటలకు నీళ్లు అడిగితే కోసి నెత్తురు చల్లుకోండి అంటున్నాడు, మరోవైపు బిడ్డలు కొలువులు అడిగితే ఎండ్రిన్ తాగి చాగ తాగండి బాయిలో దూకండి అంటున్నారు, ఇంతటి ఉన్మాదం, అహంకారం తలకెక్కిన దుర్మార్గుడికి ఓట్లు వేసిన విషయాన్ని గుర్తుంచుకొని తగిన సమయంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.గ్రూప్ ఉద్యోగాల భర్తీ నుంచి మొదలుకొని డీఎస్సీ వరకి అన్ని అంశాల్లో చెప్పిన మాటలు మరిచి నిరుద్యోగులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డిని నిలదీస్తే నిరుద్యోగులను పెయిడ్ ఆర్టిస్టులు శంకినీలు అంటూ అడ్డగోలుగా అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేశారు. డీఎస్సీ, మెగా డీఎస్సీ వేస్తా అన్న రేవంత్ రెడ్డి, వేసిన డీఎస్సీ కూడా ఇంత అడ్డగోలుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి అహంకారం, బలుపు మాటలను తెలంగాణ యువత మరిచిపోదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.ఇంతటి నీచమైన మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రిని నిరుద్యోగ యువత ఏమాత్రం క్షమించదని హెచ్చరించారు. యువతకి కాంగ్రెస్ పైన పొట్టు పొట్టు కోపం ఉన్నదని ఓటు పెట్టుకొని మరి కాంగ్రెస్‌కి గోరీ కడతారన్నారు. రేవంత్ రెడ్డి తాను నమ్ముకున్న నియంతా హిట్లర్ కంటే దారుణమైన ముగింపును చూడబోతున్నారన్నారు.

# వాంగ్‌చుక్ అరెస్టు

**తరువాయి భాగం**

కొట్టారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనతో జంతర్‌మంతర్ వద్దకు వేలాది మంది తరలివచ్చారు.. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబీ మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల ఢిల్లీ పోలీసులు దారుణంగా వ్యవహరించారని విమర్శించారు. సఫ్దర్ జంగ్ ఆస్పతిలో చికిత్స పొందుతున్న వాంగ్ చుక్ వద్దకు పోలీసులు అనుమతించటం లేదని అన్నారు. దీంతో ఆ ఆస్పత్రి డైరెక్టర్ కవిత రాణి శర్మతో మాట్లాడి వాంగ్‌చుక్ రిపోర్టులు పరిశీలించామని తెలిపారు. సోనమ్ వాంగ్ చుక్‌ను బలవంతంగా ఎత్తుకు పోవటాన్ని వ్యతిరేకిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసనలు జరిగాయి. వాంగ్‌చుక్ కుటుంబ సభ్యులను, వైద్యులను సంప్రదించకుండానే పోలీసులు ఈ చర్య తీసుకున్నారని ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో అన్నారు. ప్రస్తుతం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ పొటాషియం స్థాయి 2.9గా ఉందనీ, శుక్రవారం 4.3గా ఉన్నట్టు ఆమె చెప్పారు. దీనిపై అనుమానం ఉందని, మరో ల్యాబ్‌లో పరీక్ష చేయడానికి వారు అనుమతించలేదని తెలిపారు.

**అభిజీత్ దీప్కే నిరవధిక నిరాహార దీక్ష**

సోనమ్ వాంగ్‌చుక్‌ను దీక్షా శిబిరం నుంచి పోలీసులు ఎత్తుకెళ్లడంతో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయన నిరసనకారులకు అభివాదం చేస్తుండగా, సంఘ్ పరివార్ మద్దతుదారుడు ఒకరు అభిజీత్‌పై సిరా చల్లారు. సోనమ్ వాంగ్‌చుక్‌తో కలిసి నిరాహార దీక్ష ప్రారంభించిన విద్యార్థి కార్యకర్తలు కూడా జంతర్ మంతర్ వద్ద ఆందోళన కొనసాగిస్తున్నారు.

**ఎస్ఎఫ్ఐ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం**

వాంగ్‌చుక్‌కు సంఘీభావంగా జంతర్ మంతర్ వద్ద ఉన్న 'క్రాంతి కార్నర్' వద్ద ఎస్ఎఫ్ఐ నిరాహార దీక్షను ప్రారంభించింది. అఖిల భారత అధ్యక్షుడు ఆదర్శ్ ఎం సాజీ, సంయుక్త కార్యదర్శి ఐషీ ఘోష్ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వాంగ్‌చుక్‌ను విడుదల చేసే వరకు తమ నిరాహార దీక్ష కొనసాగిస్తామని వారు ప్రకటించారు. విద్యా రంగంలో వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఎన్టీఏను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. వాంగ్‌చుక్‌కు సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ తన యూనిట్లకు పిలుపునిచ్చింది. "ఇది భారతదేశ భవిష్యత్తును కాపాడే పోరాటం. పోలీసులు ఎంత అణచివేయడానికి ప్రయత్నించినా మేము అంగుళం కూడా వెనక్కి తగ్గం. దేశవ్యాప్తంగా వందలాది క్రాంతి కార్నర్‌లను ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నిర్ణయించింది. ఈ ప్రదేశాలలో నిరవధిక సమ్మె ప్రారంభించబడుతుంది. ఇతర విద్యార్థి, ప్రజా సంఘాలు కూడా ఇందులో చేరతాయని భావిస్తున్నాము." అని ఆదర్శ్ ఎం సాజి అన్నారు.ఐషీ ఘోష్ మాట్లాడుతూ "జూలై 18 ఉదయం జరిగినది ఆమోద యోగ్యం కాదు. శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తూ, కనీసం కదలలేని స్థితిలో ఉన్న, నిశ్శబ్దంతో న్యాయం కోరుతున్న వ్యక్తిని అపహరించారు. ఒక్క వాంగ్‌చుక్‌ను అడ్డుకుంటే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ లక్షలాది మంది ముందుకు వస్తారు" అని అన్నారు.సీజేపీ నేత సౌరవ్ దాస్ మాట్లాడుతూ ... హైకోర్టు ఆదేశాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని మాత్రమే ఆదేశించిందని, ఆయనను ఎత్తుకెళ్లమని చెప్పలేదని అన్నారు. హైకోర్టు ఆదేశాలను ఢిల్లీ పోలీసులు ఉల్లంఘించారని విమర్శించారు. గత రోజులకు భిన్నంగా శనివారం ఉదయం నుంచే భారీ సంఖ్యలో పోలీసులు, కేంద్ర బలగాలను మోహరించారు. నిరసనను అణచివేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారం సీనియర్ ఐపీఎస్ అధికారి అనురాగ్ కుమార్‌ను ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా నియమించింది. ఈ మార్పు వెనుక ప్రధాని మోడీ ఉన్నట్టు ఆప్ ఆరోపించింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి రెండ్రోజుల ముందే జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేస్తున్న సీజేపీ ఆందోళన, వాంగ్‌చుక్ నిరాహార దీక్షను అణచివేసేందుకు కేంద్రం కుట్రలకు దిగింది.

# బాణసంచా పరిశ్రమలో పేలుడు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రామోల్ ప్రాంతంలోని ఆర్ఏఎఫ్ (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్) శిబిరం వెనుక మెహమద్‌పురాలో నడుస్తున్న అక్రమ బాణాసంచా ఫ్యాక్టరీలో మంటలు చెలరేగడంతో 9 మంది మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి, గుజరాత్ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, శనివారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఫ్యాక్టరీ లోపల భారీ శబ్దంతో పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. పేలుడు సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని వస్త్రాల్ ఆర్ఏఎఫ్ శిబిరానికి చెందిన జవాన్లు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులు, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అగ్నిమాపక సిబ్బంది కూడా వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే ప్రమాద జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 12 నుంచి 15 మంది పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గాయపడిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులతో పాటు చిన్నారులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితుల పూర్తి వివరాలు, వారి కుటుంబ సభ్యుల సమాచారం సేకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**లైసెన్స్ రద్దయినా కొనసాగిన ఫ్యాక్టరీ**

సెక్టార్ 2 జాయింట్ పోలీస్ కమిషనర్ జయపాల్ సింగ్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం, మెహుల్ దోడియా అనే వ్యక్తి ఈ బాణాసంచా ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. గతంలోనే అతని లైసెన్స్ రద్దు అయినప్పటికీ అక్రమంగా ఫ్యాక్టరీ కొనసాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనపై రామోల్ పోలీస్ స్టేషన్‌లో హత్యతో పాటు పేలుడు పదార్థాల చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్వాహకుడు మెహుల్ దోడియాతో పాటు మరో ముగ్గురు నుంచి నలుగురిని నిందితులుగా చేర్చారు.ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గుజరాత్ ముఖ్యమంత్రి కూడా ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేస్తూ, బాధితులకు అవసరమైన అన్ని వైద్య, సహాయక చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


## ఎమ్మెల్యే గూడెం నేతృత్వంలో..

# యువ సంగ్రామ సదస్సుకు కదిలిన గులాబీ దండు

## 1200 వాహనాల్లో తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు



- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- పల్లెలు, పట్టణాల నుండి కదం తొక్కిన నిరుద్యోగులు, బిఆర్ఎస్ కార్యకర్తలు
- నిరుద్యోగుల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- 2028లో ఎగిరేది గులాబీ జెండాయే
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేయమంటే ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేస్తోందని.. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు.. 2028 ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగరడం ఖాయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో 1200 వాహనాల్లో గులాబీ శ్రేణులు బయలుదేరి వెళ్లాయి. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పటాన్ చెరు పురవీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్వయానా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 2023 లో సరూర్ నగర్ స్టేడియం వేదికగా యూత్ డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటనను నమ్మి యువత, నిరుద్యోగులు ఓటు వేసి అధికారం అప్పగించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న.. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఓటు కొట్టు.. జాబ్ పట్టు అని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. నేడు ఉద్యోగాలు ఏవని ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ దురాహంకారానికి అర్థం పడుతుందని విమర్శించారు. జాబులు నింపడంలో విఫలమైనా రేవంత్ రెడ్డి. రాహుల్ గాంధీ కి సుట్ కేసులు పంపడంలో గోల్డ్ మెడల్ సాధిస్తున్నారని ఎద్దేవా చేశారు. అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి.. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని.. 2028లో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి, నిరుద్యోగులకు సువర్ణ యుగం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామం

**రామన్నపేట,తెలంగాణ చౌరస్తా:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం బృహత్ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.స్వామి వివేకానంద విగ్రహం వద్ద నుంచి పాత ఊరు వరకు రోడ్డుకు ఇరువైపులా గ్రామపంచాయతీ సిబ్బంది చీపుర్లతో శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామానికి నాంది" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు నేరటి మానస సురేష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి అక్కెనపల్లి సుధా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- మండల వైద్యాధికారి డాక్టర్ జ్వలిత

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:** క్షయ వ్యాధి నిర్మూలన కు అందరూ ఐక్యంగా కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ జ్వలిత తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం శనివారం డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. క్షయ బారిన పడినవారు క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,ఆకలి, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే క్షయవ్యాధిగా అనుమానించి సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలన్నారు.తెమడ, ఛాతి ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నందనాదేవి, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస, టీబీ నోడల్ సూపర్వైజర్లు జిలుకర రమేష్,సందీప్, సాయి కృష్ణ,ఎమ్ ఎల్ హెచ్ పీ రాజ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది హేమంత్, శ్రీదేవి,మేరీ,ప్రశాంత్, బాలు,వేణు,వనజ స్థానికులు పాల్గొన్నారు.



## నాగారంలో ఓటర్ల సర్వే ప్రక్రియ పూర్తి

**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా సర్వేను పూర్తి చేసిన బీఎల్ఓ సూపర్‌వైజర్ డి. సతీష్ కుమార్, బీఎల్ఓలు దొంత అమల, బూస రేణుకలను గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు వివరాలు తెలుపుతూ.. నాగారం పోలింగ్ బూత్ నెం57 లో మొత్తం 896 ఓటర్లకు గాను 834 ఓట్లు డిజిటలైజేషన్ చేయబడ్డాయని, మిగిలిన ఓట్లలో 18 మరణించినవి, 14 డబుల్ ఓట్లు, 32 షిఫ్ట్ అయినవి ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే లింగాల పోలింగ్ బూత్ నెం58 లో మొత్తం 646 ఓటర్లకు గాను 598 ఓట్ల డిజిటలైజేషన్ పూర్తి కాగా, మిగిలిన వాటిలో 10 మరణించినవి, 6 డబుల్ ఓట్లు, 32 షిఫ్ట్ అయిన ఓట్లు ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, పెండ్లి నారాయణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అల్లి రామ్మోహన్ పాల్గొన్నారు.



## శాలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సిద్దిపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ అన్నారు. సిద్ధిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాలపల్లిలో ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. శాలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గద్దం శ్రీనివాస్, వార్డు సభ్యులు బిల్లా వెంకటేష్, మోర అనూష ప్రశాంత్, కొలిపాక వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చిప్ప రాజకుమార్, నరేష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

- గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీష్ చారి

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:** తొర్రూరు మండలంలోని కంటయపాలెం గ్రామంలో శనివారం తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీష్ చారి మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో 140 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.డాక్టర్ కోట నరేష్, డాక్టర్ కిరణ్ లు మాట్లాడుతూ... మహిళలు గర్భకోశ సమస్యలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ
తీసుకోవాలని,బీపీ షుగర్ పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. సెంటర్ మేనేజర్ వై రమ మాట్లాడుతూ సీజన్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసర పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రవితేజ,బాలవికాస కోఆర్డినేటర్ జె.శైలజ, మెడికేర్ హాస్పిటల్ సిబ్బంది రాధాకృష్ణ,కీర్తి, శిరీష,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సుందరం ఫౌండేషన్ ఆపన్న హస్తం

**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుమ్మడి శ్రీలత, పులిపాక సది కుటుంబాలను సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి శనివారం పరామర్శించారు. ఫౌండేషన్ తరఫున శ్రీలత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే మహారాజు కాలనీకి చెందిన పేద కుటుంబీకుడు సది కుటుంబానికి 25 కిలోల బియ్యం, సరుకులతో పాటు వెయ్యి రూపాయల తక్షణ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రొంపికుంట సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు కావేటి గోపాల కిషన్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, వార్డు సభ్యులు పులిపాక సాంబయ్య, కొండి అనిల్, కుందారపు రమేష్, గన్నవరపు నర్సన్న పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు మరో అవకాశం

- స్పెషల్ ఫేజ్ ఈ నెల 20 నుంచి 26 వరకు
- ప్రిన్సిపాల్ ఆచార్య రేహాత్ ఖానం

**రామన్నపేట తెలంగాణ చౌరస్తా :** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులకు మరో అవకాశం లభించింది. 2026-27 విద్యా సంవత్సరానికి దోస్త్ (DOST) స్పెషల్ ఫేజ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య రాహత్ ఖానం తెలిపారు. ఇప్పటివరకు ఏ కళాశాలలోనూ సీటు పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. డిగ్రీలో ప్రవేశం పొందాలనుకునే వారు నేరుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా మీసేవ కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి అని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.






## పటాన్ చెరులో ఘనంగా పూరి జగన్నాథుడి రథయాత్ర

- మూడు ఎకరాల్లో బాలాజీ టెంపుల్, శ్రీకృష్ణుడి దేవాలయం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :** భక్తుల జయ జయ ధ్వనాల మధ్య పటాన్ చెరు పట్టణంలో పూరి జగన్నాథుడి రథయాత్ర అత్యంత వైభవంగా సాగింది. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయం వద్ద హరే రామ హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన రథయాత్రను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బంగారు చీపురుతో రథయాత్ర మార్గాన్ని ఊడ్చి.. రథాన్ని లాగి ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై జగన్నాథ, బలబద్ర, సుభద్రల విగ్రహాలను అందంగా అలంకరించారు. చిన్నారులు, మహిళలు, హరే రామ హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ సభ్యులు కీర్తనలు పాడుతూ పట్టణ పుర వీధుల గుండా రథయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పూరిలో జరిగే జగన్నాథుడి రథయాత్ర ప్రపంచంలోనే అతి పురాతనమైన హిందూ ఆధ్యాత్మిక ఉత్సవమని అన్నారు. పటాన్ చెరు పట్టణంలో జగన్నాథుడి రథయాత్రను ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు నియోజకవర్గమని తెలిపారు. దేశంలోని 27 రాష్ట్రాల ప్రజలు నియోజకవర్గంలో నివసిస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బంగారుగడ్డ వద్ద మూడు ఎకరాల విస్తీర్ణంలో బాలాజీ దేవాలయం, శ్రీకృష్ణుని దేవాలయం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. భక్తులందరి సహాయ సహకారాలతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. భగవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, పృథ్వీరాజ్, అశోక్, నర్సింలు, చంద్ర శేఖర్, మల్లేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## యువ సంగ్రామ సభకు తరలిన బీఆర్ఎస్ నేతలు

- అలకుంట హరి ఆధ్వర్యంలో సికింద్రాబాద్

**తెలంగాణ చౌరస్తా, సికింద్రాబాద్ :**

సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన బీఆర్ఎస్" యువ సంగ్రామ సభ"కు ఎమ్మెల్యే పద్మారావుతో కలిసి మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హరి పాల్గొన్నారు. సరోవర్‌నగర్ స్టేడియంలో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువ సంగ్రామ సభ" కు సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ తో కలిసి తార్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతిహరి ,తార్నాక డివిజన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఆలకుంట సరస్వతి మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్లో యువతకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమం,యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఈ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి,యువత హక్కుల కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయడానికే బీఆర్ఎస్ పార్టీ "యువ సంగ్రామ సభ"ను నిర్వహిస్తోందని తెలిపారు.రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







## అశ్వారావుపేటలో రూ.3.14 కోట్ల అభివృద్ధి పనులు

- గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం
- ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ
- దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో ప్రజాప్రతినిధుల విస్తృత పర్యటన.. పనుల ప్రారంభోత్సవాలు
- అశ్వారావుపేటలో వేగవంతమైన ప్రగతి పరుగులు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట తెలంగాణ చౌరస్తా:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర రూపకల్పనకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. పల్లెల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, నాణ్యమైన రహదారుల నిర్మాణమే లక్ష్యంగా శనివారం నియోజకవర్గంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఉమ్మడిగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.మొత్తం రూ.3 కోట్ల 14లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించడంతో పాటు, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు.

**ఉదయం నుంచే పనుల పరంపర.**

ప్రజాప్రతినిధుల పర్యటన శనివారం ఉదయం దమ్మపేట మండలం నాచారం గ్రామంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంతో ఘనంగా మొదలైంది.అనంతరం వడ్లగూడెం,మారప్పగూడెం,నారవారిగూడెం కాలనీ, అల్లిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంపై, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద తిప్పలు తప్పుతుండటంపై స్థానిక పల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అశ్వారావుపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రెటెడ్ స్కూల్, ఇకోపార్క్ పనులను ఎంపీ, ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన వారు..నాణ్యతలో రాజీపడకుండా,నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇకోపార్క్ పూర్తయితే పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా, పర్యాటకంగానూ దోహదపడుతుందని పేర్కొన్నారు.

**పల్లె పల్లెనా పర్యటన.. ప్రజలతో మమేకం.**

మధ్యాహ్నం వేళ ఊట్లపల్లి, మల్లాయగూడెం, అనంతారం, గాండ్లగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెట్టివారిగూడెం, కొత్తూరు గ్రామాల్లో అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టారు. గుమ్మడివల్లి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి, గ్రామ సమావేశాల నిర్వహణకు ఉపయోగపడే వీఓ (విలేజ్ ఆర్గనైజేషన్) నూతన భవనాన్ని, అలాగే సీసీ రోడ్లను ప్రారంభించారు. సాయంత్రం వేళ కూడా పర్యటన జోరుగా సాగింది. రమణక్కపేటలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. అసుపాక గ్రామంలో సీసీ రోడ్లతో పాటు తాగునీటి ఎద్దడిని తీర్చేలా నూతన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. మామిళ్లవారిగూడెం, పాకలగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించి, చివరగా తోగ్గూడెం గ్రామంలో మరో బోర్‌వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం.**

ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రజా అవసరాల నిమిత్తం మరిన్ని నిధులు రాబట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల వేళ తాము ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ప్రతి పల్లె కూడలి అభివృద్ధి చెందే వరకు తమ నిరంతర కృషి కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ విస్తృత పర్యటనలో మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల (మహిళా, యూత్, సేవాదళ్) నాయకులు, సర్పంచులు, గ్రామ శాఖల అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేశారు.



## ఓయూలో ఉద్యమకారుల సమావేశం

- విద్యార్థి ఉద్యమ కారుల తగిన గుర్తింపు ఇవ్వాలి

**తెలంగాణ చౌరస్తా, సికింద్రాబాద్ :**

ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమావేశం ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేశారు. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థి ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ముందుగా విద్యార్థి ఉద్యమకారులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కేసులు జైలు జీవితాలు గడిపి సర్వస్వం కోల్పోయిన వారిగా విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయరని, నష్టపోయిన విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపు ప్రక్రియలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీకి విజ్ఞప్తి చేశారు. అన్ని యూనివర్సిటీల కోఆర్డినేషన్ కమిటీగా త్వరలోనే కేకే కమిటీతో పాటు రాష్ట్ర మంత్రులను, ముఖ్యమంత్రి ని కూడా కలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓయూ & టీఎస్ జెఎసి నాయకులు కోట శ్రీనివాస్ గౌడ్,మందాల భాస్కర్, ఆజాద్, కంచర్ల బద్రి, దుర్గం భాస్కర్, మోహన్ రాజ్, మున్నూరు రవి, దుర్గం సారయ్య, రవీందర్ నాయక్, బండారి వీరబాబు, దరువు ఎల్లన్న, డి విజయ్, వెన్నెల, శ్వేత, కవిత, పార్వతి, జంజర్ల రమేష్, శ్రీధర్, జగన్, రంజిత్, హరీష్ గౌడ్,లతో పాటు వివిధ యూనివర్సిటీ ల జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రేపు రొంపేడు సబ్‌స్టేషన్ శంకుస్థాపన

- రానున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఏర్పాట్లను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ బానోతు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు రామ్ మహేష్
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఇల్లందు నియోజకవర్గ పర్యటనకు రానున్నారు. ఇందులో భాగంగా ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం...ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ్ మహేష్ శనివారం రొంపేడులో జరుగుతున్న శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు, నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇల్లందు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

**డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభం కానున్న పనులు**

రొంపేడులో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కామేపల్లి తాళ్లగూడెం రోడ్డు నిర్మాణ పనులు మద్దులపల్లిలో 33/11 కేవీ సబ్ స్టేషన్నేకులపల్లి మండల కేంద్రంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ముత్యాలంపాడులో 33/11 కేవీ సబ్ స్టేషన్నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే ఈ మహత్తర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ గుగులోత్ నాగార్జున, ముఖ్య నాయకులు పూనెం సురేందర్, ధనసరి రాజు, తాటి రాంబాబు, శ్రీను, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లల ప్రగతికి తల్లిదండ్రులు వాగ్దానం చేయాలి

- ఆర్జెడి సోమిరెడ్డి

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

పిల్లలే తల్లిదండ్రులకు అసలైన ఆస్తి అని,పిల్లల ప్రగతి కోసం తల్లిదండ్రులు ఆరు వాగ్దానాలు చేయాలని ఆర్జెడి సోమిరెడ్డి అన్నారు.జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తే ఖచ్చితంగా అభివృద్ధి చెందుతారని చెప్పారు.ఇంటి వద్ద విద్యార్థులను చదివించడం ప్రతిరోజు పాఠశాలకు పంపడం పాఠశాలకు ఆబ్సెంట్ అయిన పిల్లలపై ప్రత్యేకంగా ఫోన్లు చేయాలని విద్యార్థి తల్లిదండ్రుల పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి ఇంటికి వచ్చిన తర్వాత అన్ని సబ్జెక్టుల వివరాలను అడిగి తెలుసుకోవాలని తెలియజేశారు.విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల ప్రగతిని విద్యాభివృద్ధి గురించి తెలుసుకోవడం జరిగింది.మండల విద్యాధికారుల సమావేశం ఏర్పాటు చేసి ఎన్రోల్మెంట్ యు డాష్ ప్రకారం విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ప్రీ ప్రైమరీ పాఠశాలల గురించి వర్క్ బుక్స్ నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ ఎంట్రీ గురించి అపార ఆధార్ టీచర్స్ వర్క్ అడ్జస్ట్మెంట్ ప్యానల్ ఇన్స్పెక్షన్ పై చర్చించడం జరిగింది.ఇన్ సర్వీస్ టీచర్స్ శిక్షణలో ఉపాధ్యాయులందరూ తప్పకుండా ఇక్కడ నేర్చుకున్నటువంటి విషయాలను విద్యార్థులకు చేరినప్పుడే శిక్షణకు సార్థకము ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజ్,ఏఎంఓ విద్యాసాగర్, సీఎమ్ఓ రాజేంద్ర కుమార్,మధ్యాహ్న భోజనం పథకం ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి,సెక్టోరియల్ ఆఫీసర్ నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, భానుప్రకాష్, నరసింహ, మంగళ,శశిరేఖ,శ్రీదేవి,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం కుటుంబానికి పరామర్శ

- కేశనపల్లిలోని స్వగృహానికి వెళ్లి పరామర్శించిన నేతలు

**కమాన్ పూర్ తెలంగాణ చౌరస్తా:**



ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య ఇటీవల పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ముత్తారం మండలం కేశనపల్లిలోని వారి స్వగృహానికి వెళ్లి, లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాజీ జెడ్పీటీసీ సదానందంను, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శించిన వారిలో కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ తదితరులు ఉన్నారు.



## ఉచిత వైద్య సేవల పట్ల హర్షం వ్యక్తం చేసిన పెన్షనర్లు

- 1862 రోగాలకు ఉచితంగా వైద్య సేవలు
- పెన్షనర్లకు ఉచిత వైద్య సేవలు హర్షనీయం
- పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత వైద్య సేవలు ఇవ్వడం పట్ల పెన్షనర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి మాట్లాడుతూ...పెన్షనర్లు ఎన్నో రోగాలతో సతమవుత్తమవుతున్నారనీ, గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని 1862 రోగాలకు ఉచితంగా వైద్యం చేయించుకునేందుకు 860 ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిలలో ఉచితంగా చికిత్సలు జరిపించుకునేందుకు ప్రభుత్వ నిర్ణయం మాకు ఎంతో ఉపయోగకరామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2, 86,000 జిల్లా వ్యాప్తంగా 3151 మంది పెన్షనర్లు ఉన్నారాన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోక్కెస దేవేందర్ గౌడ్, పెన్షనర్లు పెద్దిరెడ్డి వీరారెడ్డి,ఆరె మల్లారెడ్డి,వడ్లూరి రఘుపతిరావు,మూల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

- గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ ఇన్- సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం
- విద్యా ప్రమాణాలు అందించడంలో రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా నెంబర్ వన్
- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం. షేక్

**సుల్తానాబాద్, తెలంగాణ చౌరస్తా :**



విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా నాణ్యమైన బోధనను అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం. షేక్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం. షేక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు హిందీ భాషను సరళమైన, ఆసక్తికరమైన భోజనం నేర్పించాలన్నారు. ఇందుకోసం ప్రతి హిందీ ఉపాధ్యాయుడు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నాణ్యమైన విద్యా ప్రమాణాలను అందించడంలో రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలవడం జిల్లాలోని ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయునికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా హమ్ హిందీ అధ్యాపక మంచ్ వేదిక లోగోను ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా జిల్లాలోని హిందీ ఉపాధ్యాయుల మధ్య విద్యా, భాషా పరమైన సమన్వయం పెరగడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన అభ్యాస అవకాశాలు, భాష నైపుణ్యాల అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. హమ్ హిందీ జిల్లా అధ్యక్షునిగా ఫయాజ్ అలీని నియమించారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కవిత, హిందీ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని, హిందీ భాషాభివృద్ధికి కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## 108 అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

- తల్లి బిడ్డ క్షేమం
- జిల్లా ప్రజలు అత్యవసర 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి
- జిల్లా మేనేజర్ సునీల్ కుమార్

**మద్దూర్,తెలంగాణ చౌరస్తా:**



108 అంబులెన్స్‌లో ఓ మహిళ శిశువుకు జన్మనిచ్చిన ఘటన శనివారం మద్దూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది.రేణివట్ల గ్రామానికి చెందిన కవిత మూడో కాన్పు నిమిత్తం పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి,గర్భిణి స్త్రీకి ఉమ్మనీరు పోవడంతో,మెరుగైన వైద్యం కోసం దగ్గరలో ఉన్న జిల్లా ఆస్పత్రికి 108 లో రిఫరల్ చేసారు. తక్షణమే కోస్గి 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని,గర్భిణీ స్త్రీని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో,మార్గమధ్యలో క్యాతన్ పల్లి గ్రామ శివారులో టెక్నీషియన్ వెంకటేష్ "ఈ ఆర్ సి పి "డాక్టర్ శివ సూచనలతో అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు.అనంతరం నవజాత శిశువుకు తగు పరిచర్యలు చేస్తూ జిల్లా ఆసుపత్రికి తరలించామని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.అక్కడ వైద్యులు పరిశీలించి తల్లి,బిడ్డ క్షేమమని తెలిపారు.అత్యవసర సమయంలో ఆపద్బాంధవులుగా చాకచాక్యంగా,సమయస్ఫూర్తితో వ్యవహరించి,తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ : శంషుద్దీన్ టెక్నీషియన్ :వెంకటేష్ లను బాధిత కుటుంబసభ్యులు,ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

# పథకాల అమలులో అధికారులు దృష్టి సారించాలి

- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం....
- నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా:**

ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,డీసీపీ రాంరెడ్డి,అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు,జె.అరుణ శ్రీ లతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ,ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,ఓవర్సీస్ విద్యా పథకం,ఎస్సీ,ఎస్టీ బాధితుల పరిహారం,గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పెండింగ్ నిధులు ఎంత ఉన్నాయో పూర్తి వివరాలను వెంటనే కమిషన్‌కు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించనున్నందున,పెండింగ్‌లో ఉన్న అన్ని నిధుల విడుదల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి మిగిలిన నిధులన్నింటినీ విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలోని గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు),మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా లేకుండా పూర్తి విద్యార్థి సామర్థ్యంతో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

ఉపాధి కల్పనలో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని,ఉపాధి కల్పన కార్యాలయం,వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసే అన్ని ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి, అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, నిబంధనల ప్రకారం సత్వర విచారణ నిర్వహించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి,సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు.విద్య,ఉపాధి, సంక్షేమం,జీవనోపాధి,గురుకుల విద్యాసంస్థల బలోపేతం,ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు,కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ఆర్డీవోలు,బి.గంగయ్య,సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్,ఏసిపి రమేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో వర్షా లు కురవాలని రెండుసార్ల నమాజ్ దుఆ

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులు పిల్లలు కుటుంబంతో పెద్ద రాతుపల్లి మామిడి తోటలో వర్షాకాలం ఈ సంవత్సరం లోన్ మూడు మాసాలు గడిచినప్పటికీ సకాలంలో వర్షాలు కురవక రైతులు పాడిపంటలు కానీ సాగునీరు త్రాగునీరు ఇబ్బందులు పడుతున్న రైతుల కొరకు రెండు రకాతుల నమాజు చేసి వర్షం కురవాలని దుఆ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మజీద్ సదర్.ఎండి రహీం.జనరల్ సెక్రెటరీ. ఎండి ఇబ్రహీం.ఎండి నౌఫిల్,ఉప సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మేడి అశోక్ గౌడ్,శ్రీరాంపూర్ మండల్ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోలి సుధాకర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్,రాజ్ మహమ్మద్,అబ్దుల్లా,ఖదీర్, తాజ్,సన్నీ,ముగ్దూం,నసిర్,షఫీ, రజ్జు,తదితరులు పాల్గొన్నారు.





# శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో హౌస్ ఎన్నికలు

- బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన విద్యార్థులు

**హుజురాబాద్, తెలంగాణ చౌరస్తా:**

హుజూరాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో శనివారం హౌస్ ఎన్నికలు నిర్వహించారు.కరస్పాండెంట్ వేణుమాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో సీవీ రామన్, ఆర్యభట్ట,రామానుజన్,చాణక్య హౌస్‌లకు చెందిన విద్యార్థులు బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేశారు. ప్రతి హౌస్‌లో సుమారు 45 మంది విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ...విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యం,ప్రజాస్వామ్యంలో ఎన్నికల విలువపై అవగాహన కల్పించారు.ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్‌లో గ్రీన్ కలర్ డే వేడుకలు

**మహబూబాబాద్, తెలంగాణ చౌరస్తా:**

మహబూబాబాద్‌లోని స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో చిన్నారుల కోసం గ్రీన్ కలర్ డే వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే.చంద్రమౌళి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ....విద్యార్థులలో బాల్యం నుండే రంగుల మీద అవగాహనా పెంపోదించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి,పచ్చని ప్రకృతిని ప్రతిబింబించే వివిధ వస్తువులతో ఆకట్టుకున్నారు.పాఠశాల ఆవరణను ఆకుపచ్చ రంగు బెలూన్లు,అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆకుపచ్చ రంగు యొక్క ప్రాముఖ్యత,చెట్ల విలువ,పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించారు.విద్యార్థులు పాటలు,పద్యాలు,ప్రసంగాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో ప్రకృతిపట్ల ప్రేమ,చెట్ల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.చంద్రమౌళి,విద్యార్థులు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# గురుకులానికి శాశ్వత భవనం నిర్మించాలి

- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు పేరెంట్స్ కమిటీ వినతి

**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా:**

సుల్తానాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,జూనియర్ కళాశాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో శాశ్వత భవనం నిర్మించాలని కోరుతూ తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ)వ్యవస్థాపక అధ్యక్షుడు దార మధు ఆధ్వర్యంలో గురుకుల పేరెంట్స్ కమిటీ శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ బందెల రాజశేఖర్ మాట్లాడుతూ.... సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్-29లో గురుకుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పటికే కేటాయించినప్పటికీ, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు.ప్రస్తుతం గురుకుల పాఠశాల తాత్కాలిక భవనంలో కొనసాగుతుండటంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు,నాణ్యమైన విద్యా వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అన్ని సౌకర్యాలతో కూడిన శాశ్వత పక్కా భవనాన్ని తక్షణమే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు లంక దాసరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- పెరుకవాడలో ఓటర్ ప్రత్యేక సవరణ డ్రైవ్
- బిఎల్ఓలకు ఎన్యుమరేషన్ ఫారమ్స్ అందజేత

**వరంగల్, తెలంగాణ చౌరస్తా:**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం,పెరుకవాడ 33వ డివిజన్ పరిధిలోని ప్రతాపరుద్ర కమ్యూనిటీ హాల్,మహాత్మా గాంధీ కమ్యూనిటీ లో బీజేపీ జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్, జిల్లా నాయకులు మెంగని నరేష్ ఆధ్వర్యంలో ఓటర్ ప్రత్యేక సవరణ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై, డ్రైవ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.... కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.33వ డివిజన్ పరిధిలో కొత్తగా ఓటు హక్కు వచ్చే యువతీ యువకులకు,అలాగే మార్పులు చేర్పులు ఉన్న స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ముద్దసాని కృష్ణ,బి ఎల్ ఏ 2, బి ఎల్ వో2 స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను పరిశీలించిన సుడా ఛైర్మెన్

- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,హుజురాబాద్ ఇంచార్జీ ప్రణవ్...
- బిఎల్ఏ విధిగా ఓటు సవరణ ప్రక్రియలో పాల్గొనాలి
- వావిలాల,సైదాబాద్ గ్రామాల్లో పర్యటించిన నేతలు..

**జమ్మికుంట, తెలంగాణ చౌరస్తా:**

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్ ప్రక్రియలో పార్టీ నియమించిన బిఎల్ఏ,కోఆర్డినేటర్లు విధిగా పాల్గొని నిరంతరం సమీక్ష జరపాలని కరీంనగర్ సుడా ఛైర్మెన్,హుజురాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కోరారు.శనివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల,సైదాబాద్ గ్రామాల్లో సర్ కార్యక్రమంపై క్షేత్ర స్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో ముచ్చటించారు.ఓటు నమోదు చేసుకునే క్రమంలో ఏదైనా సమస్యలు ఏర్పడుతున్నాయా అని ప్రశ్నించారు.ఏదైన సమస్య ఉత్పన్నం అయినప్పుడు సంబంధిత బిఎల్ఏ లేదా బిఎల్ఓ అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు.ఎన్నికల కమిషన్ పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఓటరును మ్యాపింగ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్, వైస్ చైర్మన్,మండల,పట్టణ అధ్యక్షులు,సర్ కోఆర్డినేటర్లు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# టిఆర్ఎస్ బూతు స్థాయిలో నిర్మాణం జరగాలి

- కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:**

హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. అనంతరం కవిత మాట్లాడుతూ...తెలంగాణ రక్షణ సేన పార్టీ కమిటీలు బూతు స్థాయిలో నిర్మాణం జరగాలన్నారు.ప్రజాల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వారు కల్పించారు.అన్ని పార్టీలకు దీటుగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కరీంనగర్లో పనిచేయాలని వారన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలోపేతం చేయడానికి నాయకులు విస్తృతస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్,రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు,మహిళ అధ్యక్షురాలు అంకం శివరాణి,ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్,మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య,సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్,భాసవేణి రాజేందర్ నూతి సాయి చరణ్,మ్యాక వినోద్,లింగంపల్లి శ్రీనివాస్,రాకేష్,ఎండి రజి,పూసాల పవన్,ఎండి సల్మా,ఎండి అతహార్,చింతరెడ్డి జైపాల్ రెడ్డి,జంగ అపర్ణ పాల్గొన్నారు.

# 'ప్రియదర్శిని'లో మహిళా సాధికారిత సదస్సు

- ఇంజనీరింగ్ ఆటోనామౌస్ కళాశాలలో యువ నాయకత్వం
- దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే...
- లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయ ప్రకాష్ నారాయణ
- సామాజిక బాధ్యత,నాయకత్వం...
- నైపుణ్యాలను పెంపొందించుకోవాలి
- కళాశాల చైర్మన్ కటేపల్లి నవీన్ బాబు






**ఖమ్మం, తెలంగాణ చౌరస్తా:**

ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ స్వయంప్రతిపత్తి కళాశాలలో యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం,మహిళా సాధికారత ద్వారా సమాజాభివృద్ధిని సాధించడం అనే లక్ష్యంతో యువ నాయకత్వం,మహిళా సాధికారత ద్వారా సమాజ పరివర్తన అంశంపై ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని,విలువలతో కూడిన నాయకత్వం, బాధ్యతాయుతమైన పౌరసత్వం,మహిళల సాధికారత సమాజ ప్రగతికి పునాదులని వివరించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్మన్ కటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ....విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత,నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్య అతిథి సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా బత్తుల గోపాల్,డైరెక్టర్ శ్రీ అట్లూరి వెంకటరమణ పాల్గొని అతిథులను ఆహ్వానిస్తూ విద్యార్థులకు ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత ఉపయోగపడతాయని తెలిపారు.జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని,సమాజంలో శాశ్వతమైన మార్పు తీసుకురావాలంటే విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా విలువలు, నైతికత, బాధ్యతాయుతమైన పౌరసత్వం, నాయకత్వ లక్షణాలను కూడా అలవరచుకోవాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సమస్యలను విశ్లేషించే సామర్థ్యం,విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత,సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.మహిళా సాధికారతపై ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ,మహిళలకు విద్య, ఆర్థిక స్వావలంబన, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని,మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను నిరూపిస్తున్నారని,వారిని ప్రోత్సహించడం కుటుంబం, విద్యాసంస్థలు,సమాజం అందరి బాధ్యత అని వివరించారు.అవినీతి రహిత పాలన,పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ,చట్టాల పట్ల గౌరవం వంటి అంశాలను ప్రతి పౌరుడు తన జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు.మార్పు కోసం ఇతరులను ఎదురు చూడకుండా,ప్రతి వ్యక్తి తనలోనే మార్పు ప్రారంభిస్తే సమాజంలో సానుకూల పరివర్తన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.యువత తమ ప్రతిభను వ్యక్తిగత విజయాలకే పరిమితం చేయకుండా సమాజ అభ్యున్నతికి వినియోగించాలని పిలుపునిచ్చారు.ప్రసంగం అనంతరం నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థినులు యువ నాయకత్వం,పరిపాలన, ఉపాధి,ఉన్నత విద్య,మహిళా సాధికారత,ప్రజాస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి పలు అంశాలపై ప్రశ్నలు అడగగా,జయప్రకాశ్ నారాయణ తన అనుభవాల ఆధారంగా సమగ్రంగా సమాధానాలు అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ ప్రేరణాత్మక సమావేశం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత,మహిళా సాధికారత పట్ల అవగాహనను పెంపొందించడంతో పాటు సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలనే సంకల్పాన్ని మరింత బలపరిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది ,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సభలో పాల్గొన్న వారందరూ ముఖ్య అతిథి జయప్రకాశ్ నారాయణ,చైర్మన్ కటేపల్లి నవీన్ బాబు అందించిన సందేశాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

